"దున్నపోతుల రామయ్యా/? ఓ దున్నపోతుల రామయ్యా!" తనను ఇంటిపేరుతో కాకుండా, ఈ పేరుతోనే పిలిచే పిలుపులు రామయ్య చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. "ఎన్రో జులు దుంతవయ్యా గీ దున్నపోతుల్లోని...? అవ్వేమొ నడ్సి సావయి... రొండెడ్లు కొనుక్కుంటె సత్తవా?" తనను దెప్పి పొడిచే వాళ్ళ మాటలు జ్ఞాపకం వచ్చాయతనికి.

# "పేగు బంధం"



**— కాలువ మల్లయ్య**

చినుకు పడితే చాలు నిల్వుంటయి.. ఎండకాలంలో నీళ్ళు కనబడితె సాలు వండి బోర్లుతయి... దున్నపోతులలోని దున్ను దున్ని నువ్వుగూడ వాటి లెక్కనే ఐపెయినట్టున్నవు... నీకెంత జెప్పినా దున్నపోతుమీద వాన గొట్టినట్టే ఐతంది. చవ్వుడు జేక రొండెడ్లు కొనుక్కో... గా ఎనువ ననుగుతోనేం తిప్పలు పడతవి...''

కాపు రాజిరెడ్డి మాటలు జ్ఞాపకం వచ్చాయి రామయ్యకు. తాను దున్నపోతుల నాగలి గట్టి వ్యవసాయం చేస్తున్నాడు కాబట్టి తనను దున్నపోతుల రామయ్యనే పిలవడం, తన వ్యవసాయాన్నందరూ దున్నపోతుల వ్యవసాయమని దెప్పడం మదిలో మెదిలి బాధపడుతున్నాడు రామయ్య.

''చద్ది తిన్నమ్మకు మొగినాకలేంతెలుసు...? దున్నపోతుల తోని ఎవుసం చేసుడు తనకేమన్నా సోకా...? కానీ ఏం జెయ్యాలె...? ఎంతజేసినా ఎక్కడేసిన గొంగడక్కడున్నట్టేగావట్టె... ఒంటినాగలెవుసంతోని గట్టుకు కట్టెలు మోసి నట్టే క్కావట్టె. ఎడ్ల కొనుక్కోవన్నది తనకు లేదా...? ఉంపేంనంబురం...? ఎల్లద్దామరి...? ఒక్కొక్క ఎద్దు కెంతగావాలె...? నా చిన్నప్పుడు వెయ్యి రూపాయలకోవిద్దు, వందరూపాయలకు గిద్దెడు వడ్లు అమ్మితే ప్రపంచం మునుగుతాదనేటోళ్ళు.. ఇప్పుడు మామూలెద్దుకే వెయ్యి దాటినయి... అయినా ఎప్పుడున్న కష్టాలప్పుడున్నాయి.

తన నందరు దున్నపోతు రామయ్యని పిల్చుడు, వాటి పేరుమీద దెప్పుడు మంచిగనిపిస్తలేదు. ఎట్లైనా మంచిదే ఎడ్లను కొనుక్కోవాలె– ఎడ్లతోని పనిగూడ ఎదుగుతది. దునపోతులు పాడుగాను ఎండకాలం బురదకుంట కనవడితె సాలు పొయ్యి బొర్లుడేనాయె. ఎన్నిసార్లు ఎడ్లు కొందామన్నా ఏదోటి అడ్డమొచ్చె. పంట పండకపాయె. పండినేడు ధరుండకపాయె. ఓ సారోసారి పెట్టువళ్ళ ఖర్చులన్న ఎల్లకపాయె... ఏదేమైన మంచిదె కాని ఆరు నూరైనా ఆటున్న సూర్యుడిటు పొడిసినా ఆగద్దు ఇయ్యేడు.. ఎడ్లు కొనుడే...

తనలో తాను గొణుక్కుంటున్నట్టనుకున్నా రామయ్య. ఔ...ఔ... దున్నపోతుల పాడుగాను.. ఎండెక్కిందంటే ఒగరు కొడ్తాయి... సరిగ్గ నడువయి... ముల్లు కర్రతో రెండింటి రొంటిపై పొడిచాడు రామయ్య.

ఒగరుస్తూ బండి లాగుతున్నాయి దున్నపోతులు.. ''ఈ యేడు వంటో తీరుగనే వచ్చింది.. వడ్లు మంచి బరుకతున్నయి. ధర గూడ మంచిగనే వడ్డది. రొండు భర్తీల వడ్లమ్ముతె మూడువేల రూపాయలచ్చినవి. వెయ్యి రూపాయలు చిల్లర బాకీలకు పోతయి.. ఆ రొండు వెయ్యిలతోని రొండు బక్కాటి కొనాలె... వద్దు... వద్దు కులం చెడ్డందుకు సుఖమన్న దక్కాలె... ఇంత బాకైనా మంచిదే కాని రొండు మంచెడ్లనే కొనాలె... ఈ దున్నపోతుల నమ్మిపారెయ్యాలె... వీటితో నెవుసం జేసుడు గాదు... ఇయ్యేడెడ్లు కొనుడే...

ఎడ్లు కొనాలని ధృడనిర్ణయం చేసుకున్నాడు రామయ్య. ''ఔ...ఔ... మిమ్ముల దింగల్దిన.. నీళ్ళుకనవడితె సాలు ఉరుకుడే... నీళ్ళ దిక్కు గుంజుతున్న దున్నపోతుల వీపుమీద రెండు దెబ్బలేసి త్రోవలో పెట్టాడు బండిని.




మొదటివాడు: నిన్న క్రికెట్టు మ్యాచ్‌లో నేను రికార్డు బద్దలు కొట్టాను.
రెండవవాడు: నిజమే, క్రికెట్ ఆటలో ఏదో ఒకటి బద్దలవుతూనే ఉంటుంది. గత వారం మా తమ్ముడు కాలు విరగగొట్టుకున్నాడు.

బండి ఊరి పొలిమేరల్లోకి ప్రవేశించింది. వడ్లను కరీంనగర్ బీటికి కొద్దామనుకున్న... గీ దున్నపోతులు గంత దూరం నడువయని ఊకుంటి.. నాలుగు పైసలు తక్కువైనా మంచిదేనని వక్కూరు బీటికి కొడితి... తనలో తాననుకుంటూ బండి నడిపిస్తున్నాడు రామయ్య.

''ఏందేయ్ దున్నపోతుల రామయ్యా! దున్నపోతులు బండిని మంచిగనే గుంజుతున్నట్టున్నయిగద...! నిన్నే భర్తీ వడ్లు కొట్టినట్టున్నవు బీటికి... వడ్లమ్ముడైపోయి నట్టేనా...?'' నడుస్తున్న బండినెక్కి అన్నాడు రాజయ్య.

అతని సంబోధనకు మనస్సు చివుక్కు మంది రామయ్యకు... ''ఇంకెన్ని రోజులు నన్నిలా పిలుస్తారు...? నేను కూడా ఎడ్ల కొంట...'' తనలో తాననుకున్నాడు..

''రామయ్యని పిలిస్తె చాలదా...? దున్నపోతుల రామయ్యని పిలిస్తేనే నీకు తృప్తా...? ముఖం ముడుచుకొని అన్నాడు...

రామయ్య మాటల కాశ్చర్యపోయాడు రాజయ్య...

''ఎన్నడులేందేమొ కోపానికి రావట్టివేంది రామయ్యా...? దున్నపోతుల్లోని నాగల్దున్నే నిన్ను దున్నపోతుల రామయ్యని కాకుంటె ఏమని పిలువమంటవు చెప్పు...?'' అన్నాడు రాజయ్య...

''నువ్వెడ్లతోని నాగలి దుంతవు... నిన్ను ఎడ్ల రాజయ్యని పిలువన్నా మరి...?'' అన్నాడు రామయ్య...

''అందరు ఎడ్లతోనే ఎవుసం జేత్తరు... నువ్వొక్కనివే దున్నపోతులతో నెవుసం జేత్తవు... అందుకే ఊరంత నిన్నట్ల పిలుస్తరు... అంత రేవముంటె వీట్నమ్మి ఎడ్ల కొనలేవు...'' అన్నాడు రాజయ్య...

ఆ మాటలకు రేవమొచ్చింది రామయ్యకు... దానికితోడు జేబులో వడ్లమ్మిన డబ్బులున్నాయి.

''మా కొంట... వేస్తవారం అంగట్లకు పొయ్యి కొనుక్కత్తనో, కొనుక్కరానో నూడు...! ఈ దున్నపోతులను అమ్ముత... ఎవ్వలకన్న చెప్పు...'' అన్నాడు రామయ్య...

''ఏ పాటి కొంటవో నేంజూత్తగద...! వీటికేం ధర రాదుగని ఎడ్లనైతె కొను...'' అన్నాడు రాజయ్య...

ఇంతలో రామయ్య ఎడ్ల కొఠం వచ్చింది... బండాపాడు రామయ్య... బండ్లోంచి దూకి వెళ్ళిపోయాడు రాజయ్య.

బండి విడిచాడు రామయ్య... బావి దగ్గరకు తీసుకెళ్ళి దున్నపోతులకు నీళ్ళు పెట్టాడు... అవి కడుపు నిండా నీళ్ళు తాగింతర్వాత కొఠంలో కట్టేశాడు. వరిగడ్డి వామునుంచి గడ్డి గుంజి వాటి ముందటేశాడు... బోరెం తలమీదెనుకొని, కనాలు, ముల్లు గర్ర చేతబట్టుకొని ఇల్లు చేరుకున్నాడు. ఇంటిముందు జనం గుమిగూడి ఉండటం చూసి బోరెం వాకిట్లో వడేసి అలాగే నిల్చున్నాడు...

''మీ నాయిన్నకు మూత్రం బందైంది... ఆర్.ఎమ్.పి. పిల్లగాడచ్చి చూసిండు... మందులిచ్చిండు... తన నుంచి కాదన్నడు... కరీంనగర్ పెద్దానువత్రికి తీసుకపొమ్మన్నాడు...''

ఆ మాటలు విని కొద్ది క్షణాలు స్థాణువులా నిల్చున్నాడు రామయ్య.. అతని కళ్ళముందెన్నో విషయాలు కదిలాయి... ఎడ్లు కొనుక్కోవాలనుకున్న తన నిర్ణయం...?

కనాలు, ముల్లుగర్ర వాకిట్లో వడేసి అరుగెక్కాడు రామయ్య... బాధతో గిలగిలా కొట్టుకుంటున్న తండ్రిని నమీపించాడు.

''అక్కడికెళ్ళినా ముసలోడు బతుకుతడా...?''

''కొద్ది పైసలైతయా? వేల రూపాయలు గావాలె...''

''పైసలైతయని చంపుకుంటరా ఏంది...?

వాకిట్లో ఉన్న జనాలు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు... వాళ్ళ మాటలు వింటూ తండ్రిమీద చెయ్యేశాడు రాజయ్య.

బాధ కాగలేక లబోదిబోమని మొత్తుకుంటున్నాడా వృద్ధుడు...

''ఏంది రామయ్యేం మాట్లాడవేంది...?'' ఒక్కమాటైనా మాట్లాడని రామయ్యతో అన్నాడొకతను...

ఎడ్లు కొనుక్కోవాలనుకున్న తన చిరకాల వాంఛకు తండ్రి రూపంలో విఘాతం కలుగబోతుంటే ఏం మాట్లాడాలో తోచలేదాతనికి... కొద్ది క్షణాలాగి

''ఇక్కడ మంచిగ కాదా...?'' అన్నాడు...

''కాదని అందరు చెప్పుతండ్రు... ఆపరేషన్ చె



అధికారి: నీకు పూర్వజన్మపై విశ్వాసం ఉందా! అని అడిగాడు సెలవుకోసం వచ్చిన ఉద్యోగితో!
ఉద్యోగి: తప్పకుండా, ఎందుకండీ!
అధికారి: గతవారం మీ తాతగారి అంత్యక్రియల కోసం సెలవుమీద వెళ్లావు కదా! మీ తాతగారు నిన్న నీ గురించి ఆఫీసుకు వచ్చారు. అందుకని.

